# కేటీఆర్ రోడ్ షో.. ఫుల్ జోష్

- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- కిటకిటలాడిన పూసాల రోడ్డు



రోడ్ షోలో బీఆర్ఎస్ జెండాలతో నాయకులు



మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

పెద్దపల్లి, నవంబర్ 27(నమసే తెలంగాణ)/ సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల పూసాల ఎక్స్‌రోడ్డులో నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రోడ్డు షో దుమ్ము లేపింది. సోమవారం ఉదయం 11.05గంటలకు ప్రారంభమైన రోడ్డు షో 20నిమిషాల పాటు సాగింది. ఉదయం 9గంటలకు ముందు నుంచే నియోజకవర్గంలోని సుల్తానాబాద్, ఎలిగేడు మండలాల నుంచి, సుల్తానాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని 15వార్డుల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తలివచ్చారు. ఉదయం నుంచి రోడ్డు షో సందర్భంగా సుల్తానాబాద్ వీధులన్నీ గులాబీ మయంగా మారాయి. పటాకలు పేల్చుతూ.. బీఆర్ఎస్ గులాబీ జెండాలను చేతబూని డప్పు చప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ రోడ్డుషో స్థలికి చేరుకున్నారు. దాదాపుగా 10వేల మంది వరకు చేరుకోవడంతో పూసాల రోడ్డు పూర్తిగా కిక్కిరిసిపోయింది. కేటీఆర్ రాక మునుపు, వచ్చిన తర్వాత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉత్సాహంగా జేజేలు కొట్టారు. ఉదయం ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో కేటీఆర్ పెద్దపల్లికి చేరుకోగా అక్కడి నుంచి సుల్తానాబాద్ పూసాల రోడ్డుకు 11.05గంటలకు వచ్చారు. ఆయనను చూడగానే ఈలలు, నినాదాలతో రోడ్డుషో మార్మోగింది. అందరికీ గులాబీ కండువా ఊపుతూ.. అభివాదం చేస్తూ.. ఉత్సాహ పరుస్తూ ప్రత్యేక వాహనంపైకి కేటీఆర్ ఎక్కారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలోచించే విధంగా ప్రసంగించగా ఆద్యంతం రోడ్డుషో ఉత్సాహంగా సాగింది. ప్రధానంగా కేటీఆర్ రైతుబంధును కాట గలుపుతున్న కాంగ్రెస్‌కు ఓటేద్దామా.. రైతునే రాజున చేసిన కేసీఆర్‌కు ఓటేద్దామా.. అంటూ అందర్నీ ఆలోచింపజేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కాంగ్రెస్ అభ్యర్థి సెంటిమెంట్ పండిస్తున్న విధానంపై విమర్శలు చేయడంతో సభికుల నుంచి నినాదాలు వినిపించాయి. కాంగ్రెస్‌ను విమర్శించిన ప్రతీసారి రోడ్డుషో హోరెత్తింది. కేటీఆర్ రాక ముందు 'గిర గిర గిర.. ఔర్ ఏక్ దక్కా.. గిర గిర గిర కేసీఆరు పక్కా.. పక్కా..'అనే పాటలకు కేటీఆర్‌తో సహా మహిళలు, గులాబీ కండువాలు, తువ్వాలాలు పైకెత్తి ఊపుతూ.. ఉత్సాహంగా గడిపారు. అదే విధంగా 'గులాబీల జెండలే రామక్క.. గుర్తుల గుర్తుంచుకో రామక..' అదే విధంగా 'పెద్దపల్లి గడ్డ మీద గులాబీల తోట..' అనే పాటలకు సైతం మహిళలు పెద్ద ఎత్తున పదానికి పాదం కలిపి నృత్యం చేశారు. దీంతో రోడ్డుషో ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. కేటీఆర్ ప్రసంగం ఆకట్టుకోవడంతో బీఆర్ఎస్, నాయకులు, కార్యకర్తల్లో కొత్త జోష్ నిండింది. పొద్దు పొద్దుగాల్ల ఊహించిన దానికన్నా పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరళివచ్చి రోడ్డు షో విజయవంతం కావడంతో బీఆర్ఎలో నూతనోత్సాహాన్ని నింపింది.

## వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

పెద్దపల్లి కమాన్, నవంబర్ 27 : పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీలక్ష్మీనర్సింహాస్వామి తిరు కల్యాణ మహోత్సవాన్ని ప్రధాన అర్చకులు కొండపాక లక్ష్మినర్సింహాచార్యులు ఆధర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏటా కార్తీక పౌర్ణమి రోజున స్వామి వారి కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు చేశారు. స్వామి వారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఐదు రోజుల పాటు వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రావిశెట్టి కొమురయ్య తెలిపారు. వేడుకలో సర్పంచులు కారె శారద శ్రీనివాస్, రావిశెట్టి కిషన్, ఎంపీటీసీ పందిళ్ల లక్ష్మణ్, ఆలయ ఈవో ముద్దసాని శంకర్, ఉపసర్పంచ్ తలారి స్వప్న సాగర్, ధర్మకర్తలు పోతరాజుల అంబికాదేవి, బొడ్డుపల్లి తిరుపతి, పోరండ్ల పరమేశ్వర్లు, బల్మూరి దేవేందర్‌రావు, గుర్రపు సుజాత, భక్తులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ

పెద్దపల్లి టౌన్, నవంబర్ 27: భారత రాజ్యాగం స్థానంలో మను ధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని ఓడించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కార్యాలయంలో సోమవారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు.జస్టిస్ పున్నయ్య, మంత్రి కోనేరు రంగారావు కమిషన్ సిఫార్సులు అమలుచేయాలని డిమాండ్ చేశారు. సంతకాల సేకరణ అనంతరం డిసెంబర్ 4న ఛలో డిల్లీ నిర్వహించి రాష్ట్రపతికి వినతి పత్రం అందిచనున్నట్లు వివరించారు. ఇక్కడ మోదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, అరికిల్ల రామలక్ష్మి, తిరుపతి, ఖాజా, నరేశ్, సదయ్య, రీనా, కమల్, లక్ష్మి, నర్సయ్య పాల్గొన్నారు.

## 30న పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

పెద్దపల్లి టౌన్, నవంబర్ 27: పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గానికి ఈనెల 30న ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్ తెలిపారు. సోమవారం అయన కార్యాలయంలో మాట్లాడారు. మంగళవారం సాయంత్రం 5 నుంచి అభ్యర్థులు ప్రచారం నిలిపి వేయాలని సూచించారు. స్థానికేతరులు వెళ్లాలని సూచించారు. మద్యం దుకాణాలను కూడా మూసి వేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈ నెల 29న పోలింగ్ సిబ్బందికి సామగ్రి అప్పగించనున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. పోలింగ్ అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రానికి ఈవీఎం , వీవిప్యాట్ లను సిబ్బంది తరలిస్తారని తెలిపారు. ఎన్నిక నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని వివరించారు.

**పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు**

సుల్తానాబాద్, నవంబర్ 27 : శాసన సభ ఎన్నికల్లో భాగంగా ఈనెల 30న నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులతో పాటు ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద మున్సిపల్ సిబ్బందితో గదులను పరిసర ప్రాంతాలను సోమవారం శుభ్రం చేశారు. పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.



జూలపల్లి : ప్రచారం చేస్తున్న జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



కాల్వశ్రీరాంపూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

కాల్వశ్రీరాంపూర్, నవంబర్23: సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి కోరారు. మండలంలోని జగ్గయ్యపల్లెలో మనోహర్‌రెడ్డి, కాల్వశ్రీరాంపూర్, మల్యాల, చిన్నరాత్‌పల్లి, కూనారం, వెన్నంపల్లిలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతోఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ధేశంలో ఎక్కడా లేని విదంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు అండగా ఉండి, దాసరి మనోహర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరు సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.



సుల్తానాబాద్ రూరల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి మద్దతు తెలుపుతున్న నాయకులు

**ఎమ్మెల్యేకు మత్స్యకారుల మద్దతు**

సుల్తానాబాద్ రూరల్, నవంబర్27: కనుకుల గ్రామంలో మత్స్యపారిశ్రామిక సంఘం సోమవారం సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు, మత్స్యపారిశ్రామిక సంఘం మాజీ జిల్లా డైరెక్టర్ గరిగంటి కుమార్ బాబు హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డికి మద్దతు ఇస్తూ మత్స్య పారి శ్రామిక సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు కుమార్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బీసీ సెల్ మండలధ్యక్షుడు కుమార్ బాబు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేసి భారీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు కంకణాల కొమురయ్య, ఉపాధ్యక్షుడు అన్నవేణి అంజయ్య, కార్యదర్శి గరిగంటి సదయ్య, డైరెక్టర్లు వెంకటేశ్, కుమార్, రవి, శ్రీను, రమేశ్, రవి, లింగయ్య, రాజేందర్, రామస్వామి, రాజేశం, సాయిలు, వార్డు సభ్యులు టీ చంద్రయ్య, జీ. కుమార్, ఎన్ కుమార్, ఎస్. కుమార్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

**ఇంటింటా ప్రచారం**

జూలపల్లి, నవంబర్ 27 : కుమ్మరికుంట, పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. కుమ్మరికుంటలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేసి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, పదేండ్ల పాలన తీరును వివరించారు. ఇక్కడ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, నాయకులు కొత్త మల్లేశం, తోట ముత్తులింగం, కామ రాజు, నల్లతీగల సతీశ్, గడ్డం రాజేశ్వరరెడ్డి, కొప్పుల శ్రీధర్, కొత్త శ్రీధర్, పూరెల్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్, కొండపెల్లి కృష్ణమూర్తి, కల్లెపెల్లి అంజయ్య, గడ్డమీద శ్రీనివాస్, సీపెల్లి అంజయ్య, మద్దెల నరేశ్, ఉప్పుల నర్సింహాచారి పాల్గొన్నారు.

**కేటీఆర్ సభకు తరలిన జనం**

ఎలిగేడు, నవంబర్ 27: సుల్తానాబాద్‌లో సోమవారం నిర్వహిం చిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో 12 గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. మరోసారి దాసరి మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తామని మండల అధ్యక్షుడు రాంరెడ్డి పేర్కొన్నారు. జడ్పీటీసీ మండిగ రేణుక-రాజనర్సయ్య, ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్‌రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండాల్‌రెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలున్నారు.